



# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

శనివారం,
సెప్టెంబరు 13, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## గోదావరి పుష్కరాలకు శాశ్వత ఘాట్లు

**దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు**

**పర్యాటక శాఖ, నీటిపారుదల, దేవాదాయశాఖలు కలిసి సమన్వయంతో పనిచేయాలి**

**ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు సిఎం దిశానిర్దేశం**

హైదరాబాద్ : గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు సిఎం దిశానిర్దేశం చేశారు. ఈ పుష్కరాల నేపథ్యంలో బాసర నుంచి భద్రాచలం వ రకు టెంపుల్ సెంట్రిక్ ఘాట్‌లను నిర్మించాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రధాన ఆలయాల వద్ద శాశ్వత ఘాట్‌లను ని ర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒకేసారి రెండు లక్షల మంది స్నానాలు చేసేందుకు వీలుగా ఈ ఘాట్లు ఉండాలని ఆయన సూచించారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో 2027, జూలైలో జరిగే గోదావరి పుష్కరా లు, ముందస్తు ప్రణాళికలపై సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మం త్రి కొండా సురేఖ, సలహాదారు వేం నరేందర్ రెడ్డితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పా టు ఇతర ఆలయాల జాబితాను సిద్ధం చేయాల ని ముఖ్యమంత్రి ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల

(మిగతా 2వ పేజీలో)






## బొగ్గు వేలం ఎక్కడున్నా వెళ్తాం

**కొత్త బ్లాకులు రాకపోతే సింగరేణి సంస్థ ఉనికికే ప్రమాదం**

**గత పాలకులు ఈ అంశాన్ని విస్మరించి వేలంలో పాల్గొనలేదు**


**సత్తుపల్లి, కోయగూడెం బ్లాకులను కోల్పోయాం**

**60వేల కోట్ల రెవెన్యూ నష్టం వచ్చింది.. సింగరేణికి 15 వేల కోట్ల నష్టం**

**గ్రీన్ హైడ్రోజన్ గురించి ఆలోచిస్తున్నాం: డిప్యూటీ సీఎం భట్టి**

హైదరాబాద్: ఇకపై దేశంలో ఎక్కడ బొగ్గు గనుల వేలం జరిగినా సింగరేణి సంస్థ పాల్గొంటుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. సింగరేణి పరిధిలో ఉన్న ప్రస్తుత గనులు తరిగిపోతున్నాయని, మరో పదేళ్ల తర్వాత కూడా ఇదే పరిస్థితి కొనసాగితే సంస్థ ఉనికికి కూడా ప్రమాదం పొంచి ఉందని, ఈ ప్రమాదం బారి నుంచి సింగరేణిని కాపాడుకొని నిలబెట్టుకునేందుకే ఈ నిర్ణ యం తీసుకున్నామని చెప్పారు. శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి ఎమ్మెల్యే కె.విజయరమణారావు, సింగరేణి సీఎండీ బలరాం, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మిక సంఘాలతోపాటు బోర్డు విజ్ఞప్తి మేరకు

(మిగతా 2వ పేజీలో)



**బాణసంచాపై దేశవ్యాప్త నిషేధం ఉండాలి**

**ఢిల్లీకి మాత్రమే పరిమితం కారాదు: సీజేఐ**



**కర్ణాటకలో విషాదం**

**గణేష్ నిమజ్జనం వేళ ఎనిమిది మంది మృతి**



## యూరియా వస్తోంది

**::: వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**

హైదరాబాద్: రాష్ట్రానికి మరో నాలుగు రోజుల్లో 27,650 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. యూరియా సరఫరాలపై వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, డైరెక్టర్ గోపి, కమిషనరేట్ అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని రామగుండం ఎరువుల కర్మాగారం(ఆర్ఎఫ్‌సిఎల్) తిరిగి పునరుద్ధరించేలా

(మిగతా 2వ పేజీలో)

## రాహుల్‌కు సిగ్గుందా?

**::: బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**



హైదరాబాద్:తెలంగాణలో జరుగుతున్న ఎంఎల్‌ఎ చోరీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సిగ్గుపడాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. 'ఇది రాహుల్ గాంధీ జాతీయ స్థాయిలో లేవనెత్తుతున్న ఓటు చోరీ కంటే దారుణమైన నేరం' అని పేర్కొన్నారు. ఇలాంటి అప్రజాస్వామిక, రాజ్యాంగ విరుద్ధమైన ప్రక్రియలో భాగస్వామి అయినందుకు రాహుల్ గాంధీకి సిగ్గుందా ? అని ప్రశ్నించారు. తెలంగాణలో కొనసాగుతున్న ఎంఎల్‌ఎల ఫిరాయింపుల విషయంలో కాంగ్రెస్ పార్టీ, రాహుల్

## జస్టిస్ సుశీల కర్కీకే పీఠం

**నేపాల్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా ప్రమాణ స్వీకారం**

**దేశానికి మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా రికార్డు**

**ఆరు నెలల్లోగా పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించే అవకాశం**

కర్మాండు: కల్లోల నేపాల్ తాత్కాలిక ప్రధానమంత్రి ఎవరన్నదానిపై ఉత్కంఠకు తెరపడింది. రాజకీయ అనిశ్చితి ముగిసింది. నేపాల్ సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీల కర్కీ(73)ని పదవి వరించింది. తాత్కాలిక ప్రభుత్వ అధినేతగా ఆమె శుక్రవారం రాత్రి ప్రమాణ స్వీకా రం చేశారు. హిమాలయ దేశానికి మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా చరిత్ర సృష్టించారు. అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ ప్రెసిడెంట్ ఆఫీసు లో ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఉపాధ్యక్షుడు రామ్‌సహాయ్ యాదవ్, సుప్రీంకోర్టు ప్ర ధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రకాశ్‌మన్‌సింగ్ రావత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన తాత్కాలిక ప్రభుత్వం ఆరు నెలల్లోగా పార్లమెంట్ ఎన్నిక లు నిర్వహిస్తుందని రామచంద్ర పౌడెల్ చెప్పారు. నేపాల్‌లో సోషల్ మీడియాపై నిషేధాన్ని వ్యతిరేకిస్తూ యువత చేపట్టిన ఆందోళన హింసాత్మకంగా మారడం, ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలీ రాజీనామా చేయడం తెలిసిందే. తాత్కాలిక ప్రధానమంత్రి ఎంపికపై జెన్ జెడ్ ప్రతినిధులతో జరిగిన చర్చలు శుక్రవారం కొలిక్కి వచ్చాయి. జస్టిస్ సుశీల కర్కీకి జెన్ జెడ్ మద్దతు లభించింది. ఎక్కువ మంది ఆమె వైపే మొగ్గు చూపారు. అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్, ఆర్మీ చీఫ్, జెన్ జెడ్ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చల్లో జస్టిస్ సుశీల ఎంపికకు ఆమోదముద్ర వేశారు. దాదాపు ఏకాభిప్రాయం కుదిరినట్లు తెలసింది. నేపాల్



సుప్రీంకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా ఆమె ఇప్పటికే రికార్డుకెక్కారు. తాత్కాలిక ప్రధానమంత్రి హోదాలో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. నేపాల్ పార్లమెంట్‌ను రద్దు చేయాల్సిందిగా తొలి కేబినెట్



## మళ్లీ జనహిత పాదయాత్ర

**నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈసారి యాత్ర**

**16న హైదరాబాద్‌కు రానున్న మీనాక్షి నటరాజన్**

**15న నిర్వహించాల్సిన కామారెడ్డి సభ వాయిదా**

**రేపు పీసీసీ క్రమశిక్షణ కమిటీ సమావేశం**

# గోదావరి పుష్కరాలకు శాశ్వత ఘాట్లు

సమీపంలో ఉన్న గోదావరి పరీవాహక ఆలయాలకు ఎక్కువ ప్రా ధాన్యం ఇవ్వాలని సిఎం సూచించారు. ప్ర స్తు తం ఉన్న ఘాట్‌లను విస్తరించడంతో పాటు రో డ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పుష్కరాల సమయంలో దాదాపు రెండు లక్షల మంది ఒకేసారి స్నానాలు ఆచరించేందుకు వీలుగా సౌ కర్యాలు కల్పించాలని సూచించారు. ప్రతి ఆలయానికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వేర్వేరు డిజైన్‌లలో ఘాట్లు నిర్మించాలని ఆయన పేర్కొన్నారు. ఇందు కోసం పర్యాటక శాఖతో పాటు నీటిపారుదల, దేవాదాయశాఖలు కలిసి సమన్వయంతో పనిచేయాలని సిఎం సూచించారు. రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని సిఎం రేవంత్ ఆదేశించారు. అదే క్రమంలో పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సిఎం రేవంత్ సూచించారు. 2027లో జూలై 23వ తేదీ నుంచి ప్రా రంభం కానున్న గోదావరి పుష్కరాలకు వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సిఎం ఆదేశించారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీరం వెంట దాదాపు 74 ప్రాంతాల్లో పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతో పాటు అన్ని ప్రధాన ఆలయాల వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, అందుకని వాటిని మొ దటగా అభివృద్ధి చేయాలని సిఎం ఆదేశించా రు. ఆలయాల అభివృద్ధితో పాటు ఆయా ప్రాం తాల్లో శాశ్వత పుష్కర ఘాట్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆయన సూచించారు. పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నారు. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వా హనాల పార్కింగ్, త్రాగునీరు, స్నానాల ఘా ట్లతో పాటు భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలన్నీ ఉండేలా ప్లాన్ చేసుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. మహా కుంభమేళాతో పా టు గతంలో వివిధ రాష్ట్రాల్లో పుష్కరాలు, ఆలయాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల



రూపకల్పనలో అనుభవమున్న కన్సల్టెన్సీలను నియమించుకోవాలని సూచించారు. గో దావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాలను సందర్శించి విడివిడిగా ప్రాజెక్టు నివేదికలు సిద్ధం చేసుకోవాలని ఆయన చెప్పారు. అలాగే స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికి డిజైన్లు రూపొందించాలన్నారు. పు ష్కరాల ఏర్పాట్లకు కేంద్రం ప్రభుత్వ ప్రాయోజి త పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్‌తో పాటు అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలతో సమన్వయం ఉండే పనులు గుర్తించి, వాటికి అవసరమైన అనుమతులు తీ సుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ద క్షిణ భారత కుంభమేళాకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం నుంచి స్పెషల్ ప్యాకేజీ కోరేందుకు వీలుగా ఈ పనుల జాబితాను సిద్ధం చేయాలని చెప్పారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో ప ర్యాటక, నీటి పారుదల, దేవాదాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సిఎం ఆదేశించారు.

# బొగ్గు వేలం ఎక్కడున్నా వెళ్తాం

ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. 'కేంద్ర బొగ్గు గనుల శాఖ నిర్వహించే వేలంలో పాల్గొనకుండా గత పాలకులు నిర్ణయం తీసుకున్నారు. దీంతో సత్తుపల్లి, కోయగూడెం మైనింగ్ బ్లాకులు ప్రైవేటు వ్యక్తులకు దారాధత్తమయ్యాయి. తద్వారా రాష్ట్రానికి రూ.60వేల కోట్ల రెవెన్యూ నష్టం వచ్చింది. సింగరేణి సంస్థకు రూ.15వేల కోట్లు నష్టం కలిగింది. బొగ్గు గనుల వేలంలో పాల్గొంటే అటు సింగరేణితోపాటు ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తుంది. సింగరేణికి కొత్త బ్లాకులు వస్తాయి. రాష్ట్రానికి రాయల్టీ రూపంలో ఆదాయం వస్తుంది. సింగరేణి మనుగడ దృష్ట్యా ఇకపై ఎక్కడ బొగ్గు గనుల వేలం జరిగినా పాల్గొనాలని నిర్ణయించాం.'అని భట్టి చెప్పారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ బొగ్గు గనుల వేలంలో పాల్గొంటే కలిగే లాభాలు, పాల్గొనకపోవడం కారణంగా జరిగే నష్టాలు, ఇతర రాష్ట్రాల్లో గనుల వేలం జరిగిన తీరును గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సింగరేణి వ్యాపార విస్తరణలో భాగంగా కర్ణాటక రాష్ట్రంలో రాగి, బంగారం తవ్వకాల లైసెన్స్‌ను సింగరేణి సంస్థ సాధించిందని భట్టి చెప్పారు. రాయచూర్, దేవదుర్గ్ బెల్టు లో రాగి, బంగారం బ్లాకులను వేలంలో దక్కించుకున్నా మని తెలిపారు. త్వరలోనే అన్వేషణ పనులు ప్రారంభిస్తా మన్నారు. ఈ ప్రాంతంలో భవిష్యత్‌లో జరిగే రాగి, బంగారం తవ్వకాలకు 37.75 శాతం రాయల్టీ వస్తుందని, ఇది సింగరేణి ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని వెల్లడించారు. సింగరేణి గ్లోబల్ పేరుతో ఖనిజ రంగంలోకి థర్మల్, సోలార్, గ్రీన్ ఎనర్జీ రంగాలపై సింగరేణి దృష్టి సారించిందని భట్టి అన్నారు. దేశంలోనే కాక ప్రపంచంలో ఎక్కడ విలువైన ఖనిజాల వేలం జరిగినా పాల్గొనాలని, ఇందుకు సంబంధించిన సాధ్యాసాధ్యాలపై నివేదిక ఇచ్చేందుకు ఓ కన్సల్టెంట్ కమిటీని నియమించినట్టు ఆయన చెప్పారు. గ్రీన్‌హైడ్రోజన్ పై కూడా దృష్టి సారించి సింగరేణి పనిచేస్తుందని, సింగరేణి గ్లోబల్ పేరుతో విలువైన ఖనిజాల రంగంలోకి ప్రవేశిస్తామని ఆయన వెల్లడించారు. సింగరేణి సీఎండీ బలరాం మాట్లాడుతూ భవిష్యత్‌లో జరిగే వేలంలో పాల్గొని కొత్త బ్లాకులు సాధించడం ద్వారా సంస్థ మనుగడకు ఇబ్బంది ఉండదన్నారు. ఈ దిశలో నిర్ణయం తీసుకున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు




చెబుతున్నామన్నారు.

### ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా హైదరాబాద్ : సీఐఐ అవార్డుల ప్రదానంలో డిప్యూటీ సీఎం

హైదరాబాద్: హైదరాబాద్ మహానగరం ఐటీ నుంచి.. లైఫ్ సైన్సెస్ వరకు అధునాతన తయారీ పరిశ్రమలతో ప్రపంచ పెట్టుబడులకు కేంద్రంగా మారిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. హైదరాబాదు సోమాజిగూడలోని ఒక ప్రైవేట్ హొటల్లో శు క్రవారం సాయంత్రం కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సౌత్ రీజియన్ నిర్వహించిన చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్స్ లీడర్‌షిప్ అవార్డ్స్ ప్రదానోత్సవంలో భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం నలుమూలల నుంచి తెలంగాణలో కంపెనీలు ఏర్పాటు చేసేందుకు సీఎఫ్‌వో కీలక భూమిక పోషించాలని కోరారు. కార్యక్రమంలో సీఐఐ దక్షిణ ప్రాంత డైరెక్టర్ దేవ్‌జ్యోతి, సీఐఐ తెలంగాణ చాప్టర్ అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, సైయంట్ చైర్మన్ బీవీఆర్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు మార్కెట్ విలువ కంటే మూడు రెట్లు ఎక్కువ నష్టపరిహారం ఇవ్వాలి

### చౌటుప్పల్ ఆర్డీవో వినతి పత్రం అందజేసిన నాయకులు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 12 : ఉత్తరభాగం అలైన్మెంట్ ను మార్చాలని డిమాండ్ చేస్తూ రైతులు చౌటుప్పల్ మండలం ఆర్డీవో కార్యాలయాన్ని భూ నిర్వాసితులు ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మహా ధర్నా నిర్వహించడం జరిగింది. త్రిపుల్ ఆర్ ప్రాజెక్టు కింద భూములు ప్లాట్లు కోల్పోతున్న చౌటుప్పల్,వలిగొండ, నారాయణపురం, గట్టుప్పల్, భువనగిరి మండలాలకు చెందిన భూనిర్వాసితులు వందలాది మంది ఆర్డీవో కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన చేపట్టారు. త్రిబుల్ ఆర్ వద్దురా వ్యవసాయ భూములే ముద్దు రా,,అనే నిదానాలతో ప్రాంతం దగ్గరిల్లిపోయింది.భూనిర్వాసితుల ధర్నాకు ఎమ్మెల్సీ నెలకంటి సత్యం,మునుగోడు మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, పల్లె వెంకటరెడ్డి, సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మద్దతు పలికారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా రైతులను మోసం చేస్తే ఎలాంటి పోరాటానికైనా సిద్ధమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. భూ నిర్వాసితులకు మార్కెట్ విలువ కంటే మూడు రెట్లు ఎక్కువ నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.భూములు కోల్పోతున్న రైతులకు గోల్డెన్ ఫారెస్ట్ భూములు కొనుగోలు చేసి ఇవ్వాలని అన్నారు. ఎమ్మెల్యే కోమటి రాజగోపాల్ రెడ్డి, నల్గొండ జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రైతులను మోసం చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. దివీస్ పరిశ్రమ ను కాపాడమే పనిగా పెట్టుకున్నారు. అని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.తనంతరం 65 వ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అప్పటికే భారీగా మోహరించిన పోలీసులు రైతులు చేపట్టిన కార్యక్రమాన్ని అడ్డుకోవడంతో ఉద్రుత పరిస్థితులు ఏర్పడ్డాయి. నిర్వాసితులు అఖిలపక్ష కమిటీ నాయకులు పోలీసులు అరెస్టు చేయడంతో జాతీయ రహదారి పై కొద్దిసేపు





త్రివ ఉద్రిక పరిస్థితిఏర్పడింది.తనంతరం భూ నిర్వాసితులను అరెస్టు నాయకులను వదిలిపెట్టడం జరిగింది. సింగల్ విండో చింతల దామోదర్ రెడ్డి, మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, బూరుగు కృష్ణారెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, చిన్నం బాలరాజు, దూడల బిక్షం గౌడ్, నాయకులు భూ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు..



## నారాయణగూడ ఎస్ఐని సన్మానించిన ఉత్సవ సమితి నాయకులు

హైదరాబాద్, వార్త మిర్రర్ : వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, వినాయక నిమజ్జనోత్సవాన్ని సాఫీగా నిర్వహించేందుకు సహకరించిన నారాయణగూడ పోలీస్ అడ్మిన్ ఎస్ఐ శ్రీకాంత్ ను హిమాయత్ నగర్ డివిజన్ భాగ్యనగర్ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు కొయ్యాడ నర్సింగ్ గౌడ్ మాట్లాడుతూ పోలీసుల అందించిన సహకారంతోనే నిమజ్జోత్సవం శాంతియుతంగా జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎటువంటి అల్లర్లు జరగకుండా చర్యలు తీసుకున్న పోలీసులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోపీనాథ్, మీడియా ఇన్చార్జ్ సంతోష్, నాయకులు గోపి, రంజిత్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 12 : చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు జువ్వి నరసింహ హాజరయ్యారు. గ్రామస్తులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య శిబిరంలో భాగంగా బీపీ, షుగర్ లతో పాటు పలురకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ముఖ్యంగా వృద్ధులు మోకాళ్ళ నొప్పులు, కీళ్ల నొప్పులకు వైద్యం చేయించుకున్నారు. ఉచితంగా మందులు పంపిణీ చేసిన కామినేని వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, కామినేని హాస్పిటల్ సూపర్ వైజర్ బాలకృష్ణ, వైద్య బృందం, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### సమాజాన్ని చైతన్యపరచడంలో

## జర్నలిస్టుల పాత్ర కీలకం

### ::: డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య

వార్త మిర్రర్, తుర్కయంజాల్ : సమాజాన్ని చైతన్య పరచడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం అని తెలంగాణ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ వైస్ ఛైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. ఈ నెల 26వ తేదిన మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరులోని శుభం గార్డెన్ లో నిర్వహించతలపెట్టిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభల పోస్టర్ను ఆయన శుక్రవారం తుర్కయంజాల్ లో అవిష్కరించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు సిలివేరు యాదగిరి, కార్యదర్శి పల్లాటి జగన్, సీనియర్ జర్నలిస్టులు బోడ మణి కుమార్, వెంకటేష్, క్రాంతి, శ్రీను, వెంకటేష్ గౌడ్, కుమార్, లింగం, ఉపేందర్, కృష్ణ, మల్లేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## బాణసంచాపై దేశవ్యాప్త నిషేధం ఉండాలి

### :::ఢిల్లీకి మాత్రమే పరిమితం కారాదు: సీజేఐ



న్యూఢిల్లీ: బాణసంచా వినియోగంపై దేశ రాజధాని ఢిల్లీ(ఎన్‌సీఆర్)లో మాత్రమే ప్రత్యేకంగా నిషేధం ఎందుకు విధించాలని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఢిల్లీలోని కొందరు ధనవంతులు మాత్రమే స్వచ్ఛమైన గాలికి అర్హులా? దేశంలోని ప్రజలంతా స్వచ్ఛమైన గాలి పీల్చుకునేందుకు అర్హులేనని పేర్కొంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ)జస్టిస్ బీఆర్ గవాయ్ సారథ్యంలోని ధర్మాసనం శుక్రవారం దేశ రాజధాని ప్రాంతంలో బాణసంచా వినియోగాన్ని నియంత్రించాలంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టింది. 'ఎన్‌సీఆర్ పరిధిలోని నగరాల్లో ప్రజలకు మాత్రమే పరిశుభ్రమైన గాలికి అర్హులా? మిగతా నగరాల్లోని పౌరులకు ఎందుకు కారు? ఇక్కడ ఎలాంటి విధానముందో దేశవ్యాప్తంగానూ అదే ఉండాలి. ఉన్నత పౌరులుంటున్నారనే కారణంతో ఢిల్లీకి ప్రత్యేకంగా ఒక విధానాన్ని రూపొందించలేం. గత శీతాకాలంలో అమృతసర్ వెళ్లాను. గాలి కాలుష్యం అక్కడ ఢిల్లీ కంటే దారుణంగా ఉంది. బాణసంచాపై నిషేధమే విధించాల్సి వస్తే, అది దేశమంతటా ఉండాలి'అని సీజేఐ పేర్కొన్నారు. కాలుష్యాన్ని తగ్గించేందుకు గ్రీన్ క్రాకర్స్‌ను తక్కువ రసాయనాలను వినియోగించి రూపొందించే విధానంపై నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(నీరి) కసత్తు చేస్తోందని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం బాణసంచా తయారీ, విక్రయాల లైసెన్సులపై యథాతథ పరిస్థితిని కొనసాగించాలని పేర్కొన్న ధర్మాసనం..తదుపరి విచారణను 22వ తేదీకి వాయిదా వేసింది.

# నెల 15న తహసీల్దార్ కార్యాలయాల ముందు పెన్షన్ పెంచాలని మహాధర్నా..

### వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు
### చేయూత పెన్షన్లు రూ 4 వేలకు పెంచాలని
### ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగాళ్ళ బాబు మాదిగ



వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 12 : వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు మరియు వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, మరియు అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ 4 వేలకు పెంచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఈ నెల 15న మండల తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు రావుగాళ్ళ బాబు మాదిగ మాదిగ అన్నారు శుక్రవారం తుక్కుగూడా శ్రీకాళశ్రీ గార్డెన్ లో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, విహెచ్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రావుగాళ్ళ బాబు మాదిగ మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు పెంచి ఇస్తున్నాడు.కానీ తెలంగాణలో రూ 6 వేలు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులను మోసం చేశాడని అన్నారు.2023 ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ 6 వేలు , మిగితా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 4 వేలకు పెంచుతామని రేవంత్ రెడ్డి బహిరంగంగా హామీ ఇచ్చారు. ఈ నెల ఓటు వేయండి , వచ్చే నెల పెరిగే పెన్షన్ తీసుకొండని మాట్లాడిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 20 నెలలు దాటినా ఒక్క రూపాయి కూడా పెంచలేదని అన్నారు.ఇది ఘోరమైన మోసం అని అన్నారు. ఈ మోసం గురించి ప్రతిపక్షాలు కూడా మాట్లాడకుండా చేయూత పెన్షన్ దారులకు అన్యాయం చేస్తున్నాయని అన్నారు.కాబట్టే 50 లక్షల మంది పెన్షన్ దారుల పక్షాన మంద కృష్ణ మాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టారని అన్నారు.అందులో భాగంగా ఈ నెల 15న అన్ని మండలాల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల నుంచి వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల మహాధర్నలను విజయవంతం చేయాలి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజవర్గ ఇన్చార్జ్ బక్కని రవి మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోర్ర రవి మాదిగ ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులు నాగభూషణ్ మాదిగ ఎంఎస్పి మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర కృష్ణ మాదిగ నందిగామ మండల అధ్యక్షులు చేన్నగల శ్రావణ్ కుమార్ మాదిగ కొత్తూరు మండల అధ్యక్షులు చేన్నగల న్నగల్లు అశోక్ కుమార్ ఆమంగల్ మండల అధ్యక్షులు కావలి శ్రీశైలం మాదిగ మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎర్ర నవీన్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు కల్లేపల్లి బాల్రాజ్ నడి కూడా అర్జున్ జి ఆర్ దానయ్య మాదిగ ఎర్ర అనీష్ కుమార్ మాదిగ

# మృతురాలి కుటుంబానికి హార్దిక సహాయం





కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 12( వార్త మిర్రర్) నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ఉప్పరగొని నర్సమ్మ భర్త ఎల్లయ్య గురువారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందింది. వారి మరణ వార్త తెలుసుకొని మృతురాలు కుటుంబసభ్యునికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసినకాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్తిపెల్లి యాదయ్య చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ ఉప్పరగొని యాదయ్య, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శి ఉప్పల నాగరాజు, లింగంపల్లి జంగయ్య, చింతల రాములు, గట్టు గోపాలు, ఉప్పరగొని అంజయ్య, అర్జున్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంఘం శ్రీ దుర్గాదేవి శరన్నవారాత్రోత్సవాల ఆహ్వాన కరపత్రిక ఆవిష్కరణ.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, సెప్టెంబర్ 12 : కోరుట్ల పట్టణంలోని కాల్వగడ్డ ప్రాంతం లోని భారతీయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న దుర్గ నవరాత్రుల కరపత్రిక ఆవిష్కరణ ఆలయ సంఘ ఆవరణలో శుక్రవారం రోజున జరిగింది. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత సాగ మోహన్, ఉపాధ్యక్షుడు సంకు అంబరీష్, ప్రధాన కార్యదర్శి ఎంబెరి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ఎంబేరి ఆనంద్, సహాయ కోశాధికారి నడిమట్ల రాజేశం,మామిడాల మహదేవ్, సిరిపురం ప్రతీప్, ఆలయ పూజారి శ్యామ్ సుందర్ శర్మ, సలహాదారులు ఎంబేరి రవికుమార్, ఏడేల్లీ ఈశ్వర్, సంకు మనోహర్,ఏంబేరి ఆకాష్, ఎంబేరి సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.





## సూరెడ్డి రాధిక పార్థివ దేహానికి నివాళులర్పించిన సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 12 : మహేశ్వరం నియోజకవర్గము పరిధి జల్పల్లి మున్సిపాలిటీ, జల్పల్లి గ్రామంనకు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సతీమణి సూరెడ్డి రాధిక అనారోగ్య కారణ వలన శుక్రవారం ఉదయం పరమపదించారని తెలిసి హుటాహుటిన వారి నివాసం జల్పల్లి గ్రామానికి వెళ్లి వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి శోకసంద్రం లో ఉన్న వారి కుటుంబ సభ్యులను గుండె హత్తుకుని పరామర్శించి ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి పిల్లల చదువులు గురించి వాకబు చేసి వారికి ధైర్యం చెప్పి వారి రోదనను నియంత్రిస్తూ వారిని ఓదార్చిన తీరు అక్కడ ఉన్న ప్రతి ఒక్కరి మనసు కల్పివేసింది..

## రాయికల్ లో ప్రధాన మంత్రి విశ్వకర్మ కిట్ల పంపిణీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 12

ప్రధాన మంత్రి విశ్వకర్మ కిట్ల పంపిణీ కార్యక్రమం జగిత్యాల జిల్లా రాయికల్ తపాలా కార్యాలయంలో సబ్ పోస్ట్ మాస్టర్ రాజు చేతులమీదుగా వివిధ గ్రామాల లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు మల్లారెడ్డి పాల్గొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ కిట్ల పంపిణీ నిరుపేదలకు వారంలాంటిటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ మాన్ మధు, బిజెపి ప్రధాన కార్యదర్శి కూనారపు భూమేష్, ఉపాధ్యక్షులు కడార్ల శ్రీనివాస్, బొడుగం శ్రీకాంత్ రెడ్డి, సుంటిగీకర్ రాము, అందే శంకర్, చింతల అజయ్, గట్టుపెల్లి రవి, లబ్ధిదారులు శ్రీరాముల రవీందర్, ఉరుమల్ల ప్రసాద్, ఉప్పుల బ్రహ్మచారి, సింహరాజు తిరుపతి, గన్నవరం ఆనంద్, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన సంక్షేమ పథకానికి మోడీ ప్రభుత్వానికి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.





## రాయికల్ మండల పాఠశాలల క్రీడల ముగింపు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 12

గత మూడు రోజులుగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మండల స్థాయి పాఠశాలల అండర్ 14 మరియు అండర్ 17బాల బాలికల కబడ్డీ, ఖో ఖో వాలీబాల్ క్రీడలను గణంగా నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేసినట్లు ఎంఈఓ రాఘవులు తెలిపారు. విజేతలకు బహుమతులు స్పాన్సర్డ్ చేసినటువంటి, విజ్ఞం, వివేకవర్ధిని, గ్రీన్వుడ్, కృష్ణవేణి, విశ్వశాంతి,శ్రీ చక్ర పాఠశాలలు చేశారు. ఈ కార్యక్రమంలో భూపతి పూర్ పాఠశాల హెచ్ ఎం రమణి, ఎస్ జిఎఫ్ మండల కన్వీనర్ క్రిష్ణ ప్రసాద్, ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు రాజిరెడ్డి, సత్యంగౌడ్, రాజేష్, పిడిలు, పి ఈ ట్ లు రాజగోపాల్, గంగాధర్, సుజాత, రమేష్, కిషోర్, గంగాధర్, ప్రతాప్, రాజకుమార్, సుప్రియ, రవీష్, సత్య తదితరులు పాల్గొన్నారు.



### కూనూరు ప్రాథమిక పాఠశాలలో విద్యా వాలంటరీకి
### 40,000/వేల వేతనం అందించిన వెంకట ధర్మ పౌల్ట్రీ యాజమాన్యం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం కూనూరు గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో విద్యా వాలంటరీ కి 40,000/వేల రూపాయల వేతనాన్ని అందించిన వెంకట ధర్మ పౌల్ట్రీ యాజమాన్యం ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ పాశం శివానంద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకై ప్రతి ఒక్కరికి కృషి ఉండాలని తెలిపారు. విద్యా వాలంటరీ కి 40,000/ వేలు రూపాయలు అందించిన వెంకట ధర్మ పౌల్ట్రీ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర, లక్ష్మి, నరసయ్య, పాఠశాల ఉపాధ్యాయులు వెంకట ధర్మ పౌల్ట్రీ సిబ్బంది పాల్గొన్నారు



## ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 12( వార్త మిర్రర్): నారాయణపురం మండల కేంద్రంలో ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఫోటో గ్రాపర్స్ మండల అధ్యక్షుడు ఓరుగంటి లింగస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు పాలకూర్ల యాదయ్య గారు విచ్చేసి పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గంగాపురం సాయి గౌడ్, ప్రధాన కార్యదర్శి చిలువేరు శేఖర్, కొండ శ్రీకాంత్, నీళ్ల రాజు, నీళ్ల శివ, మొగుదాల ప్రదీప్,మందుగుల సాయికిరణ్,బొంగు మధు, వీరమల్ల శ్రావణ్ తదితులు పాల్గొన్నారు

## నేడు జాతీయ మెగా లోక్ అదాలత్

మిర్యాలగూడ సెప్టెంబర్ 12:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం కోర్టు సముదాయంలో ఈ నెల 13న జాతీయ మెగా లోక్ అదాలాత్ నిర్వహించనున్నట్టు స్థానిక ఐదో అదనపు జిల్లా జడ్జి, న్యాయ అధికార సేవా సంస్థ చైర్మన్ జి.వేణు శుక్రవారం విలేఖరులకు తెలిపారు. సముదాయంలోని సబ్ కోర్టు, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల్లో రాజిపడ దగిన సివిల్, ప్రీ ల్టిగేషన్ కేసులు, బ్యాంకు కేసులు రాజీమార్గం ద్వారా కక్షిదారులు, ఫిర్యాధిలు లోక్ అదాలత్ లో పరిష్కరించుకో వచ్చని ఆయన అన్నారు. లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.







### ఉస్మానియా యూనివర్సిటీ నుండి పీహెచ్డీ పొందిన జావిద్ అభినందించి సన్మానించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

మిర్యాలగూడ , సెప్టెంబర్ 12:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ నియోజకవర్గం వేములపల్లి గ్రామానికి చెందిన షేక్ జావిద్ ఉస్మానియా యూనివర్సిటీ ఓరియంటల్ తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగులో ముస్లింవాద సాహిత్యం, సామాజిక వాస్తవికత అనే అంశంపై డాక్టర్ కే. చంద్రశేఖరరావు పర్యవేక్షణలో పీహెచ్డీ పూర్తి చేశారు. గత నెల 28న పీహెచ్డీ పూర్తయిన సమాచారాన్ని యూనివర్సిటీ ప్రకటించారు. ఈ నెల 11న ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం నుంచి పీహెచ్డీ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు కార్యాలయంలో శుక్రవారం అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, చిర్ర మల్లయ్య యాదవ్, కట్ట మల్లేష్ గౌడ్, దైద జాన్సన్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, గౌరు శ్రీనివాస్, పవన్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మళ్లీ జనహిత పాదయాత్ర

### నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈసారి యాత్ర
### 16న హైదరాబాద్‌కు రానున్న మీనాక్షి నటరాజన్
### 15న నిర్వహించాల్సిన కామారెడ్డి సభ వాయిదా
### రేపు పీసీసీ క్రమశిక్షణ కమిటీ సమావేశం



హైదరాబాద్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనహిత పాదయాత్ర మళ్లీ ప్రారంభం కానుంది. ఈ నెల 16వ తేదీన రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ రాష్ట్రానికి వస్తున్నారని, ఆ తర్వాత జనహిత పాదయాత్ర ప్రారంభమవుతుందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. షెడ్యూల్ ప్రకారం నల్లగొండ, మహబూబ్‌నగర్‌లో ఈసారి యాత్ర జరగనుంది. ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆయా జిల్లాల నేతలకు ఇప్పటికే టీపీసీసీ ఆదేశాల్చింది. ఈ నెల 16న హైదరాబాద్‌కు రానున్న మీనాక్షి వారం పాటు ఇక్కడే ఉంటారని సమాచారం. జనహిత పాదయాత్రలో పాల్గొనడంతోపాటు ఈ దఫా పర్యటనలో ఆమె కీలక సమావేశాలు నిర్వహించనున్నారు. ముఖ్యంగా క్షేత్రస్థాయి పార్టీ నాయకత్వానికి నామినేటెడ్ పోస్టుల కేటాయింపు ఈసారి క్లియర్ అవుతుందని సమాచారం. అందుకోసం ఆమె మరోమారు సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమవుతారని తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి వచ్చేవారంలో కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశం నిర్వహించనుంది. ఇప్పటివరకు బస్తీలు, వార్డులవారీ సమావేశాలకు పరిమితమైనా వచ్చే వారంలో నియోజకవర్గ స్థాయిలో పెద్ద సభను నిర్వహించాలని, ఈ సభకు సీఎం రేవంత్‌తోపాటు మీనాక్షి, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, మంత్రులు పాల్గొనేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని పీసీసీ వర్గాలు చెబుతున్నాయి. అదే సమయంలో స్థానిక నేతలతో పాటు ఇన్‌చార్జిలుగా ఉన్న మంత్రులు, కార్పొరేషన్ల చైర్మన్లతో కూడా మీనాక్షి ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారని గాంధీభవన్ వర్గాల సమాచారం. కాగా, పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్‌గౌడ్ పదవి చేపట్టి ఏడాది అవుతున్న సందర్భంగా ఈ నెల 15వ తేదీన కామారెడ్డిలో నిర్వహించ తలపెట్టిన బీసీల సమరభేరి సభ వాయిదా పడింది. భారీ వర్ష సూచన కారణంగా సభను వాయిదా వేశామని, తిరిగి ఎప్పుడు నిర్వహించేది త్వరలోనే తెలియజేస్తామని గాంధీభవన్ వర్గాలు వెల్లడించాయి. ఇక, పార్టీ క్రమశిక్షణ వ్యవహారాలపై చర్చించేందుకు ఎంపీ మల్లు రవి అధ్యక్షతన టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఆదివారం భేటీ కానుంది.

# ఆశ వర్కర్లకి కనీస వేతన చట్టం కింద 26,000 ఇవ్వాలి

**గత 20 సంవత్సరాలుగా ఆశా వర్కర్ల పోరాటం**

**-రైతు సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్,**



వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 12 :

కందుకూరు మండలం ఆశా వర్కర్ల మండల మహాసభ పాషా నరహరి స్మారక కేంద్రంలో సంఘం నాయకురాలు సరస్వతి అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైతు సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్, సిఐటియు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాల్ని నిర్వీర్యం చేస్తూ నాలుగు లేబర్ కోడ్ తీసుకొచ్చి హక్కులను కాలరాసే పద్ధతుల్లో ఉందన్నారు క నిరంతరం పోరాడుతున్న కార్మికులపై అనేక నిర్బంధాలు ప్రయోగిస్తూ కార్మికులని నడ్డి విరుస్తున్నారు ఈ పరిణామాలు చూస్తుంటే నరేంద్ర మోడీకి కార్మికుల పై ఉన్నటువంటి ప్రేమ ఎలాంటిదో అర్థం అవుతుందన్నారు ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న వారి కనీస వేతనాలు చట్టం అమలు కాకపోగా వారిని బానిసలుగా చూస్తూ అనేక రకాల వెట్టి చాకిరి చేయిస్తున్నారన్నారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకి 26,000 ఇస్తే తప్ప కుటుంబాలు బతకడం కష్టం అన్నారు అట్లాంటి సందర్భంలో తొమ్మిది వేల రూపాయల వేతనంతో ఆశా కార్మికులు జీవితాలను వెల్లదీస్తూ నానా అవస్థలు పడుతున్నారన్నారు అయినా ప్రభుత్వం ఎలాంటి చలనం లేదన్నారు నిత్యవసర సరుకులు ధరలు పెరుగుతుంటే ఇచ్చేటువంటి చాలీచాలని వేతనాలతో జీవితాలు వెళ్లడం కష్టం అన్నారు కావున ఆశ వర్కర్లకి కనీస వేతన చట్టం కింద 26000 ఇవ్వాలని అలాగే విద్యారత కలిగినటువంటి ఆశా వర్కర్లను ఏఎన్ఎం గా ప్రమోట్ చేయాలని డిమాండ్ చేశారు ఆశ వర్కర్ పని చేయటం లేదని పారతోషకాలు తగ్గించాలని వ్యతిరేకమైన విధానాన్ని వెనుక తీసుకోవాలని డిమాండ్ చేశారు పారితోషకాలు తగ్గించకుండా గతంలో చెల్లించినట్లు మొత్తం డబ్బులు ప్రతినెల చివరినాటికి అకౌంట్లో వేయాలని అన్నారు. రానున్న కాలంలో ఆశ వర్కర్ల వేతనాల పెంపు కోసం ఉద్యమిస్తామన్నారు ప్రమోషన్ ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించడం కోసం సిఐటియు నాయకత్వం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని అప్పుడే డిమాండ్ల పరిష్కారం అవుతాయని సూచించారు ఈ మహాసభ అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు నూతన కమిటీ గౌరవ అధ్యక్షురాలుగా ఎం. సరస్వతి అధ్యక్షురాలుగా అండాలు, ఉపాధ్యక్షురాలుగా, ఐలమ్మ,సంధ్య,జ్యోతి. ప్రధాన కార్యదర్శి గా శ్రీలత, సహాయ కార్యదర్శిగా, కలమ్మ, రాధిక,మంజుల కోశాధికారిగా చైతన్య తో పాటు 15 మందితో కమిటీ ఏర్పాటయింది ఈ మహాసభలో సిఐటియు మండల నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# కరాటే రాష్ట్ర స్థాయి గోల్డ్ మెడలిస్ట్ కు ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం భగవద్గీత ప్రదానం...

**ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య... మాజీ ఎంపిపి కాటిపెల్లి గంగారెడ్డి**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 12 : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ అందరి బాధ్యత అని జగిత్యాల జిల్లా రాయికల్ మాజీ ఎంపిపి కాటిపెల్లి గంగారెడ్డి అన్నారు. ఈ మధ్యనే ఇటిక్యాల ఉన్నత పాఠశాలలో 8 ,వ తరగతి విద్యార్థిని ఊట్నూరి జాహ్నవికి కరాటే కుంగఫూ బాలికల విభాగంలో రాష్ట్ర స్థాయి గోల్డ్ మెడల్ సాధిన సందర్భంగా, వృత్తి నిబద్ధత తో పని చేస్తూ పాఠశాల సమర్థవంతంగా నడుపుచున్న పాఠశాల గెజిడెట్ ప్రధానో పాధ్యాయులు సీమలదారి సదాశివ్ ను రాయికల్ మాజీ ఎంపిపి కాటిపెల్లి గంగారెడ్డి, మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య వేణు, మాజీ ఎంపిటిసి కొమ్ము రాధ ఆదిరెడ్డి, కార్యదర్శి తోట రాజేష్, రొట్టె శ్రీధర్, కనపర్తి శ్రీనివాస్, మండలోజు శ్రీనివాస్ లు ఘనంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. జాహ్నవికి ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ భగవద్గీత ప్రదానం చేసారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి పాఠశాల కు, గ్రామానికి మంచి పేరు తేవాలని, పాఠశాలలో మంచి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం వున్నదని ఇది మన గ్రామానికి, పాఠశాలకు గర్వకారణమని అన్నారు. సమాజంలో చదువుతోనే గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో జియావుద్దీన్, ముజాహిద్, శ్రీలత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కుక్కల దత్తత కార్యక్రమాన్ని ప్రారంభించనున్న రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి

**కుక్కల వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ ఏర్పాట్లను**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





మిర్యాలగూడ , సెప్టెంబర్ 12:- (వార్త మిర్రర్) కుక్కల దత్తత, వ్యాక్సినేషన్ చేసేందుకు ఉద్దేశించి నల్గొండ జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున చేపట్టనున్న కుక్కల దత్తత, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించనున్నారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఇందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, పశుసంవర్ధక, మున్సిపల్ అధికారులతో కలిసి కుక్కల వ్యాక్సినేషన్, దత్తతకై ఏర్పాటు చేస్తున్న రాంనగర్ పార్కులో ఏర్పాట్లను పర్యవేక్షించారు ..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుక్కల దత్తత కార్యక్రమంలో భాగంగా 13న ఉదయం 8 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని, ముఖ్య అతిథులకు పోలీస్ డాగ్స్ ద్వారానే సెల్యూట్ తో పాటు, అనంతరం కుక్కలకు ఇచ్చే వ్యాక్సినేషన్ ని ముఖ్య అతిథి పరిశీలిస్తారని, దత్తత ఇచ్చే కుక్కల పరిశీలన, బెలూన్లు ఎగరవేయడం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, ఈ సందర్భంగా నిర్వహించే పోలీస్ డాగ్ విన్యాసాలను తిలకిస్తారని తెలిపారు. కుక్కల దత్తత అనంతరం ముఖ్య అతిథుల ప్రసంగం ఆ తర్వాత కార్యక్రమా ముగింపు ఉంటాయని, నల్గొండ జిల్లా జంతు ప్రేమికులు ప్రత్యేకించి కుక్కలు దత్తత తీసుకోదల్చుకున్నవారు రాంనగర్ పార్క్ లో ఉదయం 7:30 గంటలకు హాజరుకావాలని ఆమె కోరారు. కలెక్టర్ వెంట జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిడాక్టర్ రమేష్ ,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, లున్నారు.

# మిర్యాలగూడ కు 990 టన్నుల యూరియా కానీ రైతుకు దక్కని పరిస్థితి



మిర్యాలగూడ , సెప్టెంబర్ 12:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసేందుకు టాస్క్ ఫోర్స్ బృందం శుక్రవారం సాయంత్రం రాగా దాదాపుగా దుకాణాలను మూసి ఉంచారు. ఒక్క రైతుమిత్ర ఎరువుల దుకాణం వద్ద రైతులు ఉండటం ఇంతలోనే టాస్క్ ఫోర్స్ టీం రావడంతో రైతులకు యూరియా విక్రయాలను నిలిపి వేశారు. దుకాణదారుడిని వారు బైక్ పై ఎక్కించుకుని పోయారు. ప్రైవేట్ దుకాణాలకు వ్యవసాయ అధికారులు కేటాయించిన ఎరువులు ఎటు పోయాయని రైతులు ప్రశ్నిస్తున్నారు. యూరియా కోసం రైతులు దుకాణాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద ఇంకా బారులు తీరి ఉన్నారు.

# రైలు ప్రయాణంలో ఈ ఒక్క పొరపాటు చేస్తే చాలు.. జరిమానా, శిక్ష పడుతుంది

మన ఇండియన్ రైల్వేలో రకరకాల నియమ నిబంధనలు ఉంటాయి. ప్రయాణికులు అన్నింటిని కూడా తెలుసుకోవడం చాలా ముఖ్యం. రైళ్లలో సామాన్యుల నుంచి ఉన్నత వర్గాల వరకు ప్రయాణాలు కొనసాగిస్తుంటారు. అయితే చిన్నపాటి పొరపాటు చేసినా జరిమానాతో పాటు శిక్ష పడే అవకాశాలు కూడా ఉంటాయి.. ప్రతి ఒక్కరు రైలు ప్రయాణం చేసే ఉంటారు. తక్కువ ఛార్జీలు ఉండటం కారణంగా సామాన్యులు సైతం రైలు ప్రయాణాన్ని ఎంచుకుంటారు. ఇక రైలు ప్రయాణం చేసేటప్పుడు కొన్ని విషయాలు గుర్తించుకోవడం చాలా ముఖ్యం. రైల్వే నిబంధనలకు అనుగుణంగా ప్రయాణికులు ఏదైనా పొరపాటు చేస్తే శిక్ష, జరిమానా పడే అవకాశం ఉంటుందని గుర్తించుకోవాలి.ఇది కూడా చదవండి: 5 ఏళ్లలో అద్భుతాలు చేసిన 15 రూపాయల స్టాక్.. రూ.1 లక్షకు రూ.12 కోట్ల రాబడిముఖ్యంగా రైలులో చైన్ లాగడం. దీని గురించి అందరికి తెలిసే ఉంటుంది. కానీ కొందరు అనవసరంగా రైలులో చైన్ లాగినట్లయితే అందుకు శిక్షను, జరిమానాను అనుభవించాల్సి ఉంటుంది. అంతేకాకుండా రైల్లో ప్రయాణించేటప్పుడు అనువుగా ఉంది కదా అని మీ బ్యాగులు, ఇతర లగేజీని ఎక్కడపడితే అక్కడ తగిలిస్తే కూడా తప్పే అవుతుంది. ఇకపై అలా చేస్తే మీకు ఫైన్ తప్పదు. జరిమాననే కాకుండా శిక్ష కూడా పడవచ్చు. రైలును అత్యవసరంగా ఆపాల్సి వచ్చినప్పుడు ఉపయోగించే చైన్ గురించి తరచూ రైల్లో ప్రయాణించేవారికి.. తెలిసే ఉంటుంది. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు కానీ, లేదా అత్యవసర పరిస్థితుల్లో రైలును ఆపేందుకు ప్రతి బోగీలోనూ ఒక చైన్ తో ప్రత్యేక ఏర్పాటును చేస్తుంది రైల్వే.ఇది కూడా చదవండి: %బాబ్‌శీ చీవషం%: సెప్టెంబర్ 22 తర్వాత ఏ కారు ఎంత తగ్గుతుందో తెలుసా..? పూర్తి వివరాలుదీనిని లాగినప్పుడు ఆటోమేటిక్‌గా రైలుకు బ్రేకులు పడి ఆగిపోతుంటుంది. అయితే ఇప్పుడు ఈ చైన్ పద్ధతిని మార్చి, దాని స్థానంలో పాసింజర్స్ ఎమర్జెన్సీ అలారం సిగ్నలింగ్ డివైజ్ అమర్చారు. ఇది ఎరుపురంగులో ఉంటుంది. అంతేకాదు అది హ్యాండిల్‌ను పోలి ఉంటుంది. దీంతో ప్రయాణికులు దానికి బ్యాగులు, సెల్‌ఫోన్లు లాంటివి తగిలిస్తున్నారు. దీనివల్ల ఆ పరికరం ఆటోమేటిక్‌గా లాక్ అయ్యి రైలు నిలిచిపోతుంది. కొన్ని రైళ్లలో చైన్ కూడా ఉటుంది. ఇది కూడా చదవండి: ఒక్కసారి ఛార్జ్ చేస్తే 156 కి.మీ ప్రయాణం.. దీన్ని చూస్తేనే కొనేస్తారు ఇది చట్టరిత్యా నేరమని, ఇలాంటి నేరానికి పాల్పడితే జరిమానాతోపాటు జైలు శిక్ష కూడా పడుతుందని రైల్వే శాఖ హెచ్చరిస్తోంది.



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 12 : జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తేదీ: 12.09.2025, భాద్రపద మాసం, శుక్ల పక్షం, శుక్రవారం పంచమి పర్వదినంపురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం చేశారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు లత, మానస, సుజాత, గంగమ్మ, అర్చకులు ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ డివిజన్ కు 990 టన్నుల యూరియా ఎడిఎ సైదానాయక్



మిర్యాలగూడ సెప్టెంబర్ 12:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ వ్యవసాయ శాఖ డివిజన్ కు శుక్రవారం సుమారు 990 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్ డి. సైదానాయక్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం విలేఖరులతో మాట్లాడుతూ వచ్చిన యూరియాను 520 మెట్రిక్ టన్నులు ప్రైవేటు ఎరువుల దుకాణాలకు, 470 మెట్రిక్ టన్నులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు కేటాయించినట్టు ఆయన తెలిపారు. యూరియా అక్రమ విక్రయాలు జరగకుండా పర్యవేక్షిస్తున్నామని ఆయన తెలిపారు. యూరియా విక్రయాలపై తనిఖీకి వచ్చిన అధికారులతో ఎడిఎ చర్చించారు.



## మాతృదేవోభవ అనాధ శరణాలయంను సందర్శించిన పట్లోళ్ల కౌశిక్ రెడ్డి


వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 12 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో మాతృదేవోభవ అనాధ శరణాలయం నూతన భవన నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని స్వయంగా పరిశీలించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తనయుడు కౌశిక్ రెడ్డి తమ వంతు సహాయంగా సహకరిస్తామని, ఒక మంచి కార్యక్రమం కోసం ఇట్టి భవన నిర్మాణం పూర్తయ్యే వరకు మీ వెనువెంటే ఉంటామని భరోసా కల్పించారు అట్టి భవన నిర్మాణ పనులుత్వరితగతిన పనులు ప్రారంభించాలని సూచించారు. అనాధ శరణాలయాన్ని నిస్వార్థంగా నడిపిస్తున్న నిర్వాహకులకు భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు.ఈ సందర్భంగా అక్కడ ఉన్న అభాగ్యులకి అరటిపండ్ల పంపిణీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు స్థానికులు, శరణాలయ సభ్యులు పాల్గొన్నారు.



## ఆడిషినల్ కలెక్టర్ ని కలిసిన జగిత్యాల జిల్లా తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోషియేషన్ సంఘం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 12 : ఆడిషినల్ కలెక్టర్,(లోకల్ బాడీ) గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ రాజా గౌడ్ ని శుక్రవారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చము అందజేసిన జగిత్యాల జిల్లా తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోషియేషన్ సంఘం సభ్యులు. ఇట్టి కార్యక్రమము లో జిల్లా అధ్యక్షులు గాలిపెల్లి అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి చిట్యాల భూమయ్య, అసోసియేట్ అధ్యక్షులు రాజేందర్ రావు, ధూస రాజశేఖర్, ప్రచార కార్యదర్శి పంగ రాజేశం, రాష్ట్ర కమిటీ సభ్యులు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు అర్చన కుమారి జిపిఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అబ్బాయిల్ని పెంచడం ఎలా?




అమ్మాయిల్ని మాత్రమే కాదు, అబ్బాయిల్ని కూడా ఆత్మ విశ్వాసంతో, స్వేచ్ఛగా పెంచడం సవాలుతో కూడిన వ్యవహారమే అంటారు ప్రముఖ నటి నందితా దాస్. పుట్టినప్పటి నుంచి ఎనిమిదేండ్లు వచ్చే వరకు తన కొడుకుతో అనుభవాలను క్రోడీకరిస్తూ 'రైజింగ్ స్టార్స్' అనే పుస్తకంలో ఓ వ్యాసం రాశారు నందిత. ఇందులో బాలీవుడ్ అమ్మలు పిల్లల్ని పెంచడంలో ఉన్న సవాళ్లను చర్చించారు. "దురదృష్టవశాత్తూ మన సామాజిక నిర్మాణమే లైంగిక వివక్షను ప్రోత్సహించేలా ఉంది. బొమ్మల దుకాణాల్లోకి వెళ్తే పాపలకు, బాబులకు వేర్వేరు సెక్షన్లు ఉంటాయి. ఏ కారణంతో అయినా అబ్బాయి ఏడిస్తే.. 'అమ్మాయిలా ఏంటా కన్నీళ్లు?' అని తిట్టేస్తారు. అమ్మాయి కాస్త నిర్లక్ష్యంగా కనిపిస్తే.. 'మగరాయుడిలా ఉండొద్దు' అని తలంటుతారు. దీనికి పరిష్కారంగా.. పిల్లలకు జెండర్ సెన్సిటివిటీని పరిచయం చేయాలి. అబ్బాయిలతోనూ ఇంటి పని చేయించాలి. దీనివల్ల అమ్మాయిల్ని గౌరవించడం అలవాటు అవుతుంది. పెద్దయ్యాక పనిలో జీవితభాగస్వామికి సాయపడతారు. అనుబంధాలు బలపడతాయి. సరైన మార్గదర్శకత్వం ఉంటేనే పిల్లల్లో సమతూకం ఏర్పడుతుంది. పిల్లలకు పర్యవేక్షణతో కూడిన స్వేచ్ఛ ఇవ్వడమే మేలు" అంటారు నందిత తన వ్యాసంలో.

# 'కరకరలాడే బిస్కెట్లు' ఇక మీ సొంతం!



'మనం తినేవాటిలో అనేక పదార్థాలుంటాయి. అందులో మెత్తవైనా ఉండొచ్చు, గట్టివిగానూ ఉండొచ్చు. అయితే అప్పడాలు, బిస్కెట్లలో చాలామటుకు కరకరలాడే వాటినే ఇష్టపడుతుంటాం. బిస్కెట్లను తీసుకున్నట్లయితే వీటిలో కూడా చాలా రకాలుంటాయి. మనకు ఇష్టమైనటువంటి కొన్ని రకాల బిస్కెట్లలో ఈ కరకరలాడే బిస్కెట్లు తోడైతే ఆ రుచి, అనుభూతియే వేరు. మరెందుకు ఆలస్యం వాటిని గురించి ఇప్పుడు తెలుసుకుందాం!'

## కరకరలాడాలంటే..

బిస్కెట్లు మెత్తగా అవ్వకుండా కరకరలాడాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోండి! ప్లాస్టిక్, అల్యుమినియం డబ్బాలు, గాజు పాత్రల్లో బిస్కెట్లు, కుకీలను నిల్వచేయాలి. గాలి చొరబడకుండా పెడితే ఎక్కువరోజులపాటు క్రిస్పీగా ఉంటాయి. డబ్బాల్లో నిల్వచేసేటప్పుడు అడుగు భాగంలో రెండుమూడు వరుసల్లో టిష్యుపేపర్లు వేసి తరువాత బిస్కెట్లు పెట్టాలి. బిస్కెట్లపైన మరో రెండు వరుసల్లో టిష్యూపేపర్లు వేసి పైన బిస్కెట్లు పెట్టాలి. ఇలా నిండుగా పెట్టి గాలిచొరబడకుండా మూత పెట్టాలి. జిప్‌లాక్ పాచ్‌లలో నిల్వచేస్తే కూడా కుకీలు తాజాగా ఉంటాయి. గాలి చొరబడని డబ్బాలు, జిప్‌లాక్ పాచ్‌లను రిఫ్రిజిరేటర్‌లో పెడితే మరిన్ని రోజులు బిస్కెట్లు తాజాగా ఉంటాయి. అనుకో కుండా సరిగా నిల్వచేయనప్పుడు మెత్తబడిన కుకీలను అవెన్ లేదా ఎయిర్‌ఫ్రైయర్‌లో ఉంచి వేడిచేస్తే మళ్లీ క్రిస్పీగా మారతాయి, వీటిని కూడా నిల్వచేసుకోవచ్చు.




# టమాటాలు ఫ్రిజ్‌లో పెడుతున్నారా?

సాధారణంగా టమాటాలు ఎక్కువ రోజులు నిల్వ ఉండవు. ఫ్రిజ్‌లో పెడితే కనీసం ఓ వారం అయినా వాడుకోవచ్చు. అందులో అయితే కనీసం నాలుగురోజుల వరకు పాడవ్వకుండా కాపాడుకునే వెసులుబాటు ఉంటుంది. అయితే ఇలా ఫ్రిజ్‌లో పెట్టడం అస్సలు మంచిది కాదంటున్నారు శాస్త్రవేత్తలు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఫ్రిజ్‌లో పెట్టొదని హెచ్చరిస్తున్నారు కూడా. ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల ఏం జరుగుతుందో దాని వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయో సవివరంగా వెల్లడించారు.

**ఎందుకు పెట్టకూడదంటే..**

ఫ్రిజ్‌లో పెడితే టమాటాలు ముందుగా వాటికుండే సహజసిద్ధమైన రుచిని కోల్పోతాయని చెబుతున్నారు పరిశోధకులు. 39 డిగ్రీల చల్లటి ఉష్ణోగ్రతలో ఉన్న టమాటాల్లో వాటికి సహజంగా ఉండే వాసన ఎలా కోల్పోతుంది పరిశోధనలో వెల్లడైంది. ఒకటి రెండు రోజులు ఫ్రిజ్‌లో ఉంటే పర్లేదు గానీ చాలా రోజులు ఫ్రిజ్‌లో ఉంటే మాత్రం టమాటకు ఉన్న సహజ లక్షణం కోల్పోతుందని చెప్పారు. అలాగే దాని డీఎన్ఏ మిథైల్ సంశ్లేషణలో మార్పులు వస్తాయని అన్నారు. మిథైలేషన్ అనేది మిథైల్ సమూహంగా పిలిచే అణువుల సమూహం. జీవి డీఎన్ఏకి అనుగుణంగా పనితీరును మార్చే ప్రక్రియ ఇది కీలకం. జన్యు వ్యక్తీకరణను నియంత్రించడంలో మిథైలేషన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది సక్రమంగా లేకపోతే అసాధారణ వ్యాధుల వచ్చేందుకు దారితీస్తుంది. ఎప్పుడైతే సుదీర్ఘ కాలం రిఫ్రిజిరేటర్‌లో టమోటాలు ఉంచుతామో వాటి లోపల ఉన్న జెల్లీ విరిగిపోతుంది. దీని కారణంగా ఇది మృదువుగా మారుతుంది. ఒకరకంగా చెప్పాలంటే లోపలంతా జ్యూసీగా అయిపోతుంది. దీన్ని ఆహారంగా తీసుకోవడం అంత మంచిది కాదు. టమాటాలు పండినప్పుడు ఇథిలిన్‌ను విడుదల చేస్తాయి. ఐతే ఫ్రిజ్‌లోని చల్లదనం కారణంగా టమాటాల్లో ఇథిలిన్ ఉత్పత్తిని నిలిచిపోతుంది.. దీంతో టమాటాలు రుచిని కోల్పోయి పుల్లగా మారిపోతాయి. అందువల్ల వాటిని ఎల్లప్పుడూ గది ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేయడమే మంచిది. టమాటాలు పండినప్పుడు ఇథిలిన్‌ను విడుదల చేస్తాయి. ఐతే రిఫ్రిజిరేటర్‌లోని చల్లదనం ఈ ఇథిలీన్ ఉత్పత్తిని నిలిపేస్తుంది. ఇది టమోటాలు రుచిని కోల్పోవడానికి లేదా పుల్లగా మారడానికి కారణమవుతుంది. కాబట్టి టమోటాలు ఎల్లప్పుడూ గది ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేయడమే మంచిదని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. సుదీర్ఘకాలం ఫ్రిజ్‌లో ఉన్న టమాటాలు విషంతో సమానమని వాడకపోవడమే మంచిదని చెబుతున్నారు. కాగా, తాము ప్రస్తుతం చల్లదనంలో కూడా టమాటాలు రుచిని కోలపోకుండా ఉండేలా పలు పరిశోధనలు చేస్తున్నట్లు వెల్లడించారు శాస్త్రవేత్తలు.



# కడిగిపారేద్దాం!



కూరగాయలు, పండ్లకు అంటిన పురుగు మందులను వదిలించేందుకు రకరకాల యంత్రాలు మార్కెట్‌లోకి వస్తున్నాయి. నిజానికి, నీటితోనే 90 శాతం శుభ్రత సాధ్యం.

కూరగాయలకు అంటిన రసాయనాలను శుభ్రం చేయడానికి ఓ చిట్కా ఉంది. ఒక గిన్నె నీటిలో నిమ్మరసం, సోడా, ఆపిల్ సిడార్ వెనెగర్ కలపాలి. ఆ ద్రవాన్ని కూరల మీద చల్లి ఐదారు నిమిషాల తర్వాత నీటితో కడిగేస్తే చాలా ప్రయోజనం ఉంటుంది. కూరగాయల పైన తొక్క తీసేయాలి అనుకున్నప్పుడు వాటిని కడగాల్సిన పన్లేదు అని చాలామంది అభిప్రాయం. తొక్క తీసేటప్పుడు వాటికి ఉన్న సూక్ష్మక్రిములు కూరగాయల మీద పరుచుకునే ప్రమాదం ఉంది. కాబట్టి తొక్క తీసేముందు కూడా కడగాల్సిందే. ఇంట్లో పెంచుకున్న, ఆర్గానిక్ పద్ధతిలో పండించిన కూరగాయలపై పురుగుమందులు లేకపోవచ్చు. కానీ బ్యాక్టీరియా తిష్ఠవేసే ప్రమాదం లేకపోలేదు. వాటినీ శుభ్రం చేయాల్సిందే. చాలామంది కూరగాయల్ని ఇంటికి తెచ్చుకున్న వెంటనే శుభ్రం చేసి సంతృప్తి పడిపోతారు. కానీ వాడేలోపు%ొా% వాటి మీద బ్యాక్టీరియా చేరే అవకాశం ఉంది. కాబట్టి ప్రతీ కూరగాయనూ వాడేముందు మళ్లీ కడగాలి. కూరగాయలో కొంతభాగం పాడైతే%ొా% అంతవరకూ తుంచేసి వండుకోవడం మనకు అలవాటు. ఇదేమంత మంచి పద్ధతి కాదు. అలాంటివాటిని పారేయడమే మేలు. చాలామందికి పచ్చికూరగాయలు తినడం అలవాటు. శుభ్రంగా కడిగిన తర్వాత కూడా మిగిలిపోయే బ్యాక్టీరియాతో అసలుకే మోసం రావచ్చు. కాబట్టి డైటీషియన్‌ను సంప్రదించి ఏ పచ్చి కూరగాయల్ని ఎలా తినాలో తెలుసుకోవాలి. వాటినే ఆరగించాలి. నిజానికి కొన్నిటిని పచ్చిగా తినడం ఆరోగ్యకరం కాదని కూడా చెబుతారు.

## మేటి మహిళ.. టేలర్ స్విఫ్ట్



టైమ్ మ్యాగజైన్ ముఖచిత్రంగా కనిపించడమే ఓ జీవితకాల విజయం, అతిగొప్ప అనుభవం. అదనంగా 'ఈ ఏటి మేటి వ్యక్తి'గా గుర్తిస్తే.. చెప్పేదేముంది? ఆ అరుదైన ఖ్యాతిని దక్కించుకున్నారు ప్రముఖ పాప్ గాయని టేలర్ స్విఫ్ట్. తన పన్నెండో ఏట అనుకోకుండా సంగీత ప్రపంచంలో అడుగుపెట్టిన టేలర్%ొా% ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. ఆమె గాత్రానికి లోకమంతా దాసోహమంది. అందుకు తాజా సాక్ష్యం.. టేలర్ ఈ ఏడాది మొదలుపెట్టిన 'ఎరాస్ టూర్'. ఈ యాత్రలో అడ్వాన్స్ టికెట్లే 100 మిలియన్ డాలర్లను సంపాదించి పెట్టాయి. టేలర్‌ను 'పర్సన్ ఆఫ్ ది ఇయర్'గా గుర్తిస్తూ రాసిన వ్యాసంలో టైమ్ పత్రిక 'తన చరిత్రను తానే లిఖించుకున్న అరుదైన వ్యక్తి టేలర్' అని కీర్తించింది. 'ఎరాస్ టూర్' సాధారణ కచేరీ కాదు. కొన్ని గంటల పాటు ప్రేక్షకులకు ఏకబిగిన ఆటపాటలను, వినోదాన్ని అందిస్తుంది. ఈ తరహా ప్రదర్శనను 'కాన్సర్ట్ ఫిల్మ్' అంటారు.